సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

90324 97123

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

అప్పన్నను దర్శించుకున్న జీవీఎంసీ కమిషనర్



కప్పస్తంభానికి మొక్కుకుంటున్న సాయికాంత్‌వర్మ

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శుక్రవారం జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్న ఆయనకు పేరిట అర్చకులు స్వామికి పూజలు చేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాన్ని ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి అందజేశారు.

బాబు వ్యాఖ్యలపై ఆర్యవైశ్యుల మండిపాటు

గోపాలపట్నం: ఆర్యవైశ్యులపై రావులపాలెంలో చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం గోపాలపట్నం బంక్ జంక్షన్ వద్ద ఆర్యవైశ్యులు ఆందోళన నిర్వహించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కిరాణా షాపుల్లో గంజాయి అమ్ముతున్నారని అనడం చాలా దారుణమన్నారు. నిజాయితీగా వ్యాపారాలు చేస్తున్న తమపై రాజకీయ లబ్ధి కోసం అబాండాలు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పశ్చిమ వాణిజ్య విభాగం క్లస్టర్ అధ్యక్షుడు ఉండ్రాళ్ల ప్రకాశరావు, బండారు శ్రీనివాసరావు, గుణేశ్వరరావు, వెంకటరావు పాల్గొన్నారు.

ప్రత్యేక పోలీసు విభాగం కొనసాగించాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న విదసం నాయకులు

మహారాణిపేట : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల సత్వర దర్యాప్తు కోసం దశాబ్దాలుగా ఉన్న ప్రత్యేక పోలీసు విభాగాన్ని కొనసాగించాలని విదసం ఐక్య వేదిక నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు మాట్లాడుతూ పోలీసు ప్రత్యేక విభాగమే గనుక లేకపోతే దర్యాప్తులో వేగం కొరవడుతుందని, సాక్ష్యాలు తారుమారయ్యే పరిస్థితి వస్తుందన్నారు. సకాలంలో కోర్టుకి చార్జిషీట్ సమర్పించకపోతే నిందితులకు డీఫాల్ట్ బెయిల్ లభించి నేరాలు పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి కలెక్టరు స్పందిస్తూ ప్రత్యేక సెల్‌ను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. సోడాదాసి సుధాకర్, జాజి ఓంకార్, బాల భాస్కరరావు, మందా శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

మసీద్ నిర్మాణానికి ఐదెకరాలు



మక్కా మసీద్ వద్ద ముస్లిం పెద్దలతో వాసుపల్లి గణేష్‌కుమార్

జగదాంబ : మసీద్ నిర్మాణానికి ఐదెకరాల స్థలం కేటాయిస్తామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన జగదాంబ వద్ద మక్కా మసీద్‌లో ముస్లింలను కలిసి ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. చిన్నతనంలో కోటవీధి మసీద్ నిర్మాణంలో ఓ కూలీగా ఇటుకలు పేర్చానని, అందుకే అల్లా ఆశీస్సులతో రెండుసార్లు ఎమ్మెల్యే అయ్యాయనన్నారు. మూడవసారి కూడా గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో గెలిపొందిన వెంటనే జగదాంబ మక్కా మసీద్‌కు ప్రత్యామ్నాయంగా పెదగంట్యాడలో అయిదెకరాల స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. దక్షిణ నియోజకవర్గంలో ఉన్న మసీద్‌లను ఆధునికీకరిస్తామన్నారు. నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్, డాక్టర్ జహీర్ అహ్మద్, మున్నీర్, సలీం, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

బాబు వల్లే.. మాకీ బాధలు

- సమయానికి పింఛన్లు అందక పండుటాకుల వెతలు
- నీ రాజకీయాలకు మమ్మల్ని బలి చేస్తావా అంటూ శాపనార్థాలు
- జగన్‌బాబు వస్తేనే అంతా సజావుగా సాగుతుందని పెన్షనర్ల ఆకాంక్ష



అల్లిపురం : పింఛన్ల కోసం పడిగాపులు పడే పరిస్థితి పండుటాకులకు మళ్లీ వచ్చింది. దీనింతటికీ కారణం చంద్రబాబు, నిమ్మగడ్డ రమేష్, పవన్ కల్యాణే అని వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు వాపోతున్నారు. జగన్‌బాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఐదేళ్లు కాలు కదపకుండా ఇంటి దగ్గరే పింఛన్లు అందుకున్నాం. కార్యాలయాల దగ్గర పూటకూళ్లు కట్టుకుని వేచి చూసే రోజులు పోయాయని మురిసిపోయాం. ఆ నరకయాతన తప్పిందని సంతోషపడుతుంటే మళ్లీ మమ్మల్ని అదే నరకయాతనలోకి తోసేసాడు చంద్రబాబు అని పండుటాకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటికొచ్చి తలుపుకొట్టి పింఛన్లు ఇచ్చే వలంటీర్లేం చేశారని, చంద్రబాబు వాళ్ల మీద ఎందుకు కక్ష కట్టాడో అర్థం కావడంలేదని వాపోయారు. తమ ఉసురు చంద్రబాబుకు తగలాలంటూ శాపనార్థాలు పెడుతున్నారు వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు.

ఇది న్యాయం కాదు..



వృద్ధాప్యం కారణంగా నేను బయటికి వెళ్లలేను. ఇప్పటి వరకు వలంటీర్ ఇంటికొచ్చి పింఛన్ ఇచ్చేది. ఈనెల 1వ తేదీన వలంటీర్ రాలేదు. 3వ తేదీన ఒక బాబు వచ్చి పింఛన్ ఇచ్చారు. పింఛన్ ఆలస్యం కావడం వల్ల మందులు కొనుక్కోలేకపోయాను. చంద్రబాబు ఇంటికి పింఛన్ ఇవ్వొద్దని చెప్పాడంట. దాంతో మాకు తిప్పలొచ్చాయి. జగన్‌బాబు మాకు మంచి చేయాలని చూస్తుంటే చంద్రబాబు, అతని మనుషులు మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. ఇది న్యాయం కాదు.

– ఇమంది ఆదియ్యమ్మ, సింహాలదేవిడి, అల్లిపురం

పండుటాకులను ఇబ్బంది పెడితే ఎలా?



పెరాలసిస్ వల్ల నేను కదల్లేను. ఎవరో ఒకరు సాయంగా లేనిదే ఎక్కడికీ వెళ్లలేను. ప్రతి నెల వలంటీర్ ఇంటికొచ్చి పింఛన్ అందించేవారు. ఈ నెల రాలేదు. అదేమని అడిగితే ఎలక్షన్లు ఉన్నాయని, వలంటీర్లను పింఛన్ పంపిణీ చేయొద్దన్నారని తెలిసింది. నిస్వార్థంగా సేవ చేస్తున్న వలంటీర్లు రాకుంటే మా లాంటి వారికి ఇబ్బందే. ప్రతిపక్షాలు రాజకీయాలు చేసుకుంటే వేరే విధంగా చేసుకోవాలి కాని మాలాంటి పండుటాకులను ఇబ్బంది పెడితే ఎలా?

– సూదికొండ లక్ష్మి, వెంకటేశ్వరమెట్ట

నేను సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నా..



నేను అరుదైన సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నాను. నాకు జగనన్న ప్రభుత్వం రూ.10 వేలు పింఛన్ మంజూరు చేసింది. ప్రతి నెల 1వ తేదీన పింఛన్ అందజేసేవారు. ఆ డబ్బులతో 1వ తేదీన మందులు తీసుకునేదాన్ని. కానీ ఈ నెల ప్రతిపక్షాల ఫిర్యాదుతో వలంటీర్లు రాలేదు. సమయానికి పింఛన్ అందలేదు. కాస్త లేటుగా సచివాలయ సిబ్బంది పింఛన్ ఇచ్చారు. మళ్లీ జగనన్న అధికారంలోకి వస్తేనే మాలాంటి వారికి ఇబ్బందులుండవు. మళ్లీ జగనే సీఎం కావాలని కోరుకుంటున్నాం.

– మర్రి రూప, అల్లిపురం

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న కోడిగుడ్ల శ్రీధర్



పార్టీలో చేరిన 34వ వార్డు యువత

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురంలో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ నేతృత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన మహిళలు, రెల్లి కుల సంఘ మహిళలు సుమారు 100 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ సీనియర్ నాయకుడు, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

30, 34 వార్డుల నుంచి..

దాబాగార్డెన్స్ : దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌కి మద్దతుగా 30, 34 వార్డుల నుంచి భారీగా నూతన యువ ఓటర్లు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆశీల్‌మెట్ట అశోక్‌నగర్‌లో గల వాసుపల్లి కార్యాలయంలో శుక్రవారం వాసుపల్లికి మద్దతుగా వీరంతా చేరారు. వీరికి గణేష్‌కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కులం, మతం, పార్టీలు చూడని జగనన్నకు, స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లికి తమ మొదటి ఓటు వేస్తామని యువ ఓటర్లు తెలిపారు. 30వ వార్డు నాయకులు తాడి రవితేజ, కోన శంకర్, 34వ వార్డు నాయకులు గద్దెపల్లి అప్పన్న, గద్దెపల్లి యల్లయ్యమ్మ ఆధ్వర్యంలో యువ ఓటర్లు చేరారు.

వాసుపల్లికి సెల్‌ఫోన్ టెక్నీషియన్స్ మద్దతు..

వైఎస్సార్‌సీపీ దక్షిణ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌కి శుక్రవారం 650 మంది సభ్యులు గల విశాఖ సెల్‌ఫోన్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతు ప్రకటించింది. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మధు, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి అంబరీష్, ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర, సహాయ కార్యదర్శి విజయ్, ఎగ్జిక్యూటివ్ బాడీ ప్రవీణ్, నారాయణ, శేఖర్, రమేష్, తాజ్, నాగు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన 60 కుటుంబాలు..

జీవీఎంసీ 33వ వార్డుకి చెందిన 60 కుటుంబాలు శుక్రవారం వాసుపల్లి కార్యాలయంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిరపల్లి రాము, వార్డు నాయకుడు మత్తాబత్తుల రమేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పట్నాల రమణమూర్తి, గొన్న స్వామి, వి.బాబీ, వై. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన 33వ వార్డుకి చెందిన అభిమానులు

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేక సేవ

దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ప్రత్యేక పూజ ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో పి. శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.500 చెల్లించిన యెడల పూజకు దంపతులు లేదా ఇద్దరిని అనుమతించనున్నట్టు చెప్పారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు 0891-2566514, 2711725 నంబర్లలో సంప్రదించవచ్చు. కార్యక్రమంలో ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



క్షీరాభిషేక సేవలో కనకమహాలక్ష్మి

నేడు కనకమహాలక్ష్మికి సహస్ర తులసీదళార్చన..

కనకమహాలక్ష్మి దేవాలయంలో శనివారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సహస్ర తులసిపూజ నిర్వహించనున్నారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,500 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చు. భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు శాఖ, అకౌంట్ నెంబరు 060810011006691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్0806091లో చెల్లించాలి.

అవినీతి నిర్మూలనే ధ్యేయం

దాబాగార్డెన్స్ : అవినీతి నిర్మూలనే ధ్యేయంగా మాజీ జేడీ లక్ష్మీనారాయణ స్థాపించిన జై భారత్ నేషనల్ పార్టీ తరఫున పెందుర్తి నియోజకవర్గం నుంచి తాను పోటీ చేయనున్నట్టు ఆ పార్టీ పెందుర్తి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కన్నేపల్లి మహాదేవ కల్యాణ్ శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, యువతకు ఉద్యోగావకాశాలు, ఉచిత విద్య, వైద్యం, అభివృద్ధి తమ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీనారాయణ లక్ష్యమని, ఆయన ఆశయాల సాధనకు తాము పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సమావేశంలో పార్టీ పెందుర్తి ఇన్‌చార్జి సింగంపల్లి రవితేజ, శరత్‌చంద్ర పాల్గొన్నారు.

మత్స్యకారులకు మేలు చేసింది జగనన్నే

- 37వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్

దాబాగార్డెన్స్ : తీన్మార్ డప్పులు.. కోలాటం.. నృత్యాలు.. యువత కేరింతల నడుమ వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగింది. 37వ వార్డులో వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్, వార్డు నాయకుడు నొల్లు పోతుస్వామి ఆధ్వర్యంలో రెల్లివీధి అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, నియోజకవర్గ పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ ప్రచారం చేశారు. కుంచుమాంబ గుడి, పెయిన్‌దొరపేట, గాంధీబొమ్మ, దిగువ రెల్లివీధి, జబ్బర్‌తోట, కొత్త అగ్రహారం కాలనీ, బీచ్‌రోడ్డు ప్రాంతాల్లో ర్యాలీ కొనసాగింది.

ప్రత్యర్థుల కుట్రలు తిప్పి కొట్టండి..

ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ ప్రత్యర్థుల కుట్రలు ప్రజలందరూ తిప్పికొట్టి అమూల్యమైన ఓటు ముద్రను ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన బోట్ల అగ్నిప్రమాదంలో మంటలారక ముందే నష్టపరిహారం అందజేసిన ఘనత జగనన్నదే అన్నారు. ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న బొత్స ఝాన్సీ, వాసుపల్లి

మత్స్యకారులను గుర్తించిందే జగనన్న..

మత్స్యకారులను గుర్తించిందే జగనన్న అని ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి మత్స్యకారుల్ని విస్మరించిందన్నారు. విశాఖలో అత్యధిక ప్రాధాన్యం గల రెల్లివీధిని జగనన్న గుర్తించారన్నారు. స్థానికుడైన వడ్డాది మధుసూదనరావుకు మూడుసార్లు రాష్ట్ర రెల్లికుల చైర్మన్ పదవినిచ్చిన ఘనత జగనన్నదే అన్నారు. రెల్లి కులస్తులతో పాటు మత్స్యకారులు, ఎస్సీ, మాల, మాదిగలున్న ఈ ప్రాంతంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుల బలంతో అత్యధిక మెజార్టీ సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు గనగళ్ల రామరాజు, అశోక్, ఏసు, వెంకటలక్ష్మి, చింతపల్లి పోతురాజు (పులి) తదితరులు పాల్గొన్నారు.



జనసంద్రాన్ని తలపిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



రెల్లివీధిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బొత్స ఝాన్సీ, వాసుపల్లి

జగన్‌తోనే.. జనం మెచ్చిన పాలన

- వార్డుల్లో జోరుగా వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న విజయలక్ష్మి తదితరులు



ఇంటింటి ప్రచారం చేస్తున్న పచ్చిరిపల్లి రాము, రమేష్ తదితరులు

అల్లిపురం : జగన్‌తోనే జనం మెచ్చిన పాలన వస్తుందని 33వ వార్డు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిరిపల్లి రాము, ఎం.రమేష్ అన్నారు. శుక్రవారం అల్లిపురం మెయిన్‌రోడ్డు వినాయకుని గుడి వద్ద నుంచి గాంధీ బొమ్మ వరకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కోదండ రామస్వామి దేవస్థానం, మార్కెట్ రోడ్డు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా వాసుపల్లిని గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ప్రెసిడెంట్లు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం..

అల్లిపురం : వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని నీలమ్మ వేపచెట్టు అమ్మవారి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ బొర్రా విజయలక్ష్మి అన్నారు. బల్లిగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడారి వెంకట మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నీలమ్మ వేపచెట్టు, సాయి బాబావీధి, మిరపకాయల వీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. బొర్రా శ్రీనివాస రెడ్డి, హేమ, మంగం పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కుల, చేతి వృత్తిదారులకు జగనన్నే తోడు..

జగదాంబ : కుల, చేతి వృత్తిదారులకు జగనన్నే తోడు అని జీవీఎంసీ 35వ వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి వెలంపేట, పిక్కిరిపేట, లక్ష్మీనగర్, పూలసందు, మేదర వీధి, మంచాల వీధి, నూనెమిల్లు వీధి, పూర్ణామార్కెట్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించుకోవాలంటూ కరప్రతాలు పంపిణీ చేశారు.



ఆటో డ్రైవర్‌ను ఓటు అభ్యర్థిస్తున్న అలపన కనకరెడ్డి



36వ వార్డులో కరపత్రం అందజేస్తున్న మేరీజోన్స్

జీవీఎంసీ 36వ వార్డులో..

దాబాగార్డెన్స్: జీవీఎంసీ 36వ వార్డులో ఆ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్ శుక్రవారం ఆశిపాపవీధిలో డోర్ టు డోర్ ప్రచారంచేశారు. చిరువ్యాపారుల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు నాయకుడు మాసిపోగు రాజు, స్థానికులు పాల్గొన్నారు.

29వ వార్డులో...

జీవీఎంసీ 29వ వార్డులోని ప్రకాశరావుపేట, దిబ్బలపాలెం తదితర ప్రాంతాల్లో మండల అధ్యక్షుడు పీతల వాసు ప్రచారం చేశారు. ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

అల్లిపురం : దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి శుక్రవారం కొబ్బరితోటలో ఘనంగా నిర్వహించారు. కొబ్బరితోట శ్రీ నూకమాంబ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రెల్లి కుల నాయకుడు పాడుగు కుమార్ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘం సభ్యులు తొత్తమూర్తి శ్రీను, చెప్పేటి అప్పారావు, మొయ్యేటి తాతబ్బాయి పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్‌లో..

విశాఖ సిటీ: స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ తన పాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించారని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ తెలిపారు. జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించారు. పోలీస్ ఉన్నతాధికారులు, ఆర్మ్‌డ్ రిజర్వ్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేజీహెచ్‌లో..

మహారాణిపేట : కేజీహెచ్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి జరిగింది. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రాధాకృష్ణ పాల్గొని జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పించారు. డీసీఎస్ఆర్ఎంవో డాక్టర్ లక్ష్మీ తులసీ, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణమ్మ పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీ రవిశంకర్

జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో..

దాబాగార్డెన్స్: జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి కమిషనర్ సాయికాంత్‌వర్మ, అదనపు కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ పూల మాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కమిషనర్ సాయికాంత్‌వర్మ తదితరులు

7న విశాఖ కళాకారుల ఉగాది వేడుకలు

దాబాగార్డెన్స్ : విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7న ఉగాది ఉత్సవాలు నిర్వహించనున్నట్టు సినీ నిర్మాత, ఉపకార్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఉగాది ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. సంస్థ అధ్యక్షుడు జనార్దన్ మాట్లాడుతూ అల్లూరి విజ్ఞాన కేంద్రం కేంద్రం వేదికగా నృత్యకళాకారిణి గోక డింపుల్, కూచిపూడి నృత్య దర్శకుడు సందీప్, పల్సర్ బైక్ జాన్సీ, సినీ కొరియోగ్రాఫర్ సీహెచ్ రమేష్ మాష్టారు, పౌరాణికంలో యడ్ల గోపాలరావు, హరికథా కళాకారుడు నారాయణ భాగవతార్, ప్రముఖ సినీ గాయకులు ఇతేష సాయి, రమేష్ పట్నాయక్, నాటకరంగ ప్రముఖులు పీపీ శివప్రసాద్, ఎస్. డేవిడ్‌రాజు, ఇంద్రజాలికుడు అమర్నాథ్, డోనాల్డ్ ఆర్టిస్ట్ నాగేశ్వరరావుకు ఉగాది పురస్కారాలు ప్రదానం చేయనున్నట్టు చెప్పారు. గంట్ల శ్రీనుబాబు, బ్రహ్మకుమారి రామేశ్వరి, నాగరాజ్ పట్నాయక్, మెహర్ ప్రసాద్, కన్నం వెంకట రమణారావు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్నకళాకారులు

'పరువు నష్టం దావా వేస్తాం'

దాబాగార్డెన్స్ : బెల్లంకొండ అప్పలరాజు కుటుంబానికి, తమ కుటుంబానికి మధ్య భూ వివాదం ఉన్న నేపథ్యంలో ఈనెల 3న అప్పలరాజు, అతని కుటుంబ సభ్యులు విలేకరుల సమావేశంలో చేసిన ఆరోపణలపై పరువు నష్టం దావా వేస్తామని భూమి యజమాని లక్ష్మణరావు కుమారుడు కొండలరావు విలేకరుల సమావేశంలో తెలిపారు. భూవివాదం ఉన్న దృష్ట్యా ఇరువర్గాలు సైట్‌లోకి వెళ్లొద్దని డీసీపీ ఆదేశించారన్నారు. ఈ అంశంలో రాజకీయ నాయకుల ప్రమేయం, పోలీసుల పాత్ర లేదని స్పష్టం చేశారు. సమావేశంలో కిషోర్, భాస్కర్ పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహనకు ఫ్యాషన్ షో



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

దాబాగార్డెన్స్ : కేజేఎం ఎంటర్‌టైన్‌మెంట్, విశ్వభారత్ మీడియా సంయుక్త ఆధ్వర్యంలో మిస్ అండ్ మిసెస్ ఐకానిక్ దివా-2024 సీజన్-4 ఆడిషన్స్ పోస్టర్ శుక్రవారం నగరంలోని ఓ హోటల్లో ఆవిష్కరించారు. క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన, వారి సహాయం కోసం ఈ కార్యక్రమం తలపెట్టినట్టు నిర్వాహకులు, కేకేఎం ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకులు కవితా కిషోర్ తెలిపారు. క్యాన్సర్ మహమ్మారిపై అవగాహన కల్పించేలా ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నామని రియాన్స్ శర్మ తెలిపారు. విశ్వభారత్ మీడియా చైర్మన్ బలివాడ రమేష్, మెడికవర్ ఆస్పత్రి డాక్టర్ దేవ్, ఫెంపెరియర్స్ అధినేత సంగీత రెడ్డి అయ్యర్, మిస్టర్ ఆంధ్రా-2019 అభిలాష్, భీమరశెట్టి వాసుదేవరావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది సంబరాలు

దాబాగార్డెన్స్: విశాఖ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా విశాఖ మేయర్ గొలగాని వెంకట హరికుమారి హాజరయ్యారు. జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. ఈ క్రోధ నామ సంవత్సరం అందరికీ మంచి జరగాలన్నారు. సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జాప్ విశాఖ జిల్లా యూనియన్ అధ్యక్షుడు సింగంపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కేఎం కీర్తన, ఉపాధ్యక్షుడు వై. ఆదినారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్. శ్రీనివాసరావు, కోశాధికారి ఎస్ఎస్ నాయుడు, గౌరవ అధ్యక్షుడు జేవీకే అప్పలరాజు, జాప్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మేయర్ హరివెంకటకుమారితో పాత్రికేయులు

ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్‌ను కలిసిన ఉద్యోగులు

మహారాణిపేట : ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సహ చైర్మన్ ఫణి పేర్రాజును శుక్రవారం రెవెన్యూ భవన్‌లో జిల్లా నాల్గో తరగతి ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నమ్మి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై బొప్పరాజుతో చర్చించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈగల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వియ్యపు నాగయ్య, రావాడ సత్తిబాబు, ఐ.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



బొప్పరాజు వెంకటేశ్వర్లకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉద్యోగం సంఘం నాయకులు